

# దమ్ము కొడితే.. దుమ్ములోకే

-సిగరెట్లకు బానిసలవుతున్న మైనర్లు -విచ్చల విడిగా గుట్కా విక్రయాలు

-పొగాకు సేవనంతో లంగ్, ఓరల్ కేన్సర్లు -ఉత్పత్తుల నియంత్రణ, వాటివల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన

-నేడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం

**హైదరాబాద్, మే 30,ప్రభాతవార్త:** ఆధునిక కాలంలో ధూమపానం ఫ్యాషన్‌గా మారింది. అడామగా అని తేడా లేకుండా నేటి యువత మత్తుకు బానిసఅవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. పొగాకుతోపాటు మరికొన్ని మత్తుపదార్థాలు కలిసి ధూమపానం చేస్తూ అనారోగ్యం బారిన పడుతున్నారు. దీంతో ఊపిరితిత్తుల సమస్యలు, ఉబ్బసం, గ్యాస్ట్రిక్, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని వైద్యులు పేర్కొంటున్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆధ్వర్యంలో 1987 నుంచి ఏటా మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా పాటిస్తున్నారు. పొగాకు అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. నేడు పొగాకు వ్యతిరేక దినం సందర్భంగా ఊపరితిత్తుల ఆరోగ్యంపై ప్రజలు అవగాహన కల్పించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది. నాలుగు దశాబ్దాల క్రితం పొగాకు ఎండబెట్టి శుభ్రపరిచి దానికి పాయలుగా విడదీసి ఎండిన ఆకుల్లో చుట్టి గ్రామీణ ప్రాంతాల్లో పురుషులు అక్కడక్కడా మహిళలు పీలుస్తుండేవారు. కాలక్రమంలో పొగాకు చుట్టల స్థానంలో బిడిలు చేరాయి. ఆతర్వాత ఫ్యాషన్‌గా సిగరేట్ తేలాయి. పొగాకు అలవాటు మనిషి జీవన కాలాన్ని తగ్గిస్తుంది. ఒక సిగరేట్ తాగడం వల్ల 11నిమిషాల ఆయుష్షు తగ్గుతుంది. పొగతాగేవాళ్లు ఇంట్లో ఉండటం వల్ల కుటుంబ సభ్యులకు వ్యాధులు సోకే అవకాశం లేకపోలేదు. పొగాకు సంబంధిత ఉత్పత్తులు వినియోగించడం వల్ల కేన్సర్ బారిన పడుతున్న వారిసంఖ్య గణనీయంగా పెరుగుతుంది. ఏటా దేశంలో 13.5లక్షల మంది కేన్సర్ బారిన పడుతుండగా ..అందులో 6-8 లక్షల మంది పొగాకు ఉత్పత్తుల వినియోగదారులు ఉంటున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

**నగరంలో పెరుగుతున్న కేసులు ..**

గ్రేటర్ హైదరాబాద్‌లో కేన్సర్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. పదేళ్ల కిందటితో పోలిస్తే మూడు నుంచి నాలుగు రెట్లు అధికంగా నమోదవుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌లో గుట్కా, ఖైనీ , సిగరేట్, వంటి వాటి వినియోగం అధికంగా ఉంటుంది. దీనవల్ల నోటి ,లంగ్ కేన్సర్లు వస్తున్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు. ఏటా పదివేల మంది ఓరల్ కేన్సర్ బారిన ,ఐదువేల మంది లంగ్ కేన్సర్ బారినపడుతున్నారు. ఇందులో 55శాతం పురుషులు, 45శాతం మహిళలు ఉంటున్నారు.

**కాల్చేవారితోపాటే పీల్చేవారికి ..**

సిగరేట్,చుట్ట, బిడి వంటికి కాల్చే సమయంలో వచ్చే పొగను పీల్చేవారు కూడా కేన్సర్ బారినపడే అవకాశం ఉంది. ఏటా దేశంలో ఎనిమిది లక్షల మంది పొగాకు తీసుకోవడం వల్ల వచ్చే వ్యాధులతో చనిపోతుంటే,అందులో పొగ పీల్చడం వల్ల మృతి చెందిన వారి సంఖ్య 1.2లక్షలు, ఇందులో అభంశు భం తెలియని చిన్నారులు 65వేల మంది ఉంటున్నారు.

**ఈకేన్సర్‌కు అవకాశం ..**

పొగాకు, పొగాకు సంబంధించిన ఉత్పత్తులు తీసుకోవడం వల్ల లంగ్, ఓరల్ కేన్సర్లతోపాటు అన్నవాహిక, గర్భసంచి, యూరిన్ బ్లాడర్, రొమ్ము కేన్సర్లు వచ్చే అవకాశం ఉంది.ముఖ్యంగా మహిళల్లో రొమ్ము కేన్సర్లకు పొగాకు ఉత్పత్తులు తీసుకోవడం ఒక కారణం అవుతున్నట్లునిపుణులు విశ్లేషిస్తున్నారు.

**క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రాం..**

గతంలో పొగాకు తీసుకోవడం వల్ల వచ్చే క్యాన్సర్లను గుర్తించేందుకు ఆవకాశం ఉండేది కాదు. ప్రస్తుతం లంగ్ కేన్సర్ స్క్రీనింగ్ సిటీ అందుబాటులోకి వచ్చింది. సుమారు రెండువేల రూపాయలకు ఈస్క్రినింగ్ పరీక్షను నిర్వహిస్తున్నారు. పొగాకు ఉత్పత్తులను తీసుకునే వాళ్ల ,మధ్యలో మానేసిన వారు ఈపరీక్ష నిర్వహించుకోవడం ద్వారా సకాలంలో కేన్సర్ గుర్తించి మెరుగైన చికిత్స పొందడం ద్వారా బయటపడేందుకు అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.

**సకాలంలో గుర్తించడం కీలకం..**

కేన్సర్ ఏదైనా సకాలంలో గుర్తిండచం కీలకం. లంగ్ కేన్సర్‌లను సాధారంగా మూడు ,నాలుగు దశల్లో మాత్రమే గుర్తించడం సాధ్యమవుతుంది. దగ్గితే కఫం రావడం., ఊపరి తీసుకోవడం ఇబ్బంది, గొంతు బొంగురుపోవడం, లంగ్స్‌లో నీరు చేరడం ,ఛాతినొప్పి వంటి లక్షణాలుంటే అనుమానించాలి. మూడోదశలో గుర్తించిన వారికి కీమో థెరఫీ, రేడియేషన్, నాలుగోదశలో గుర్తిస్తే కీమోథెరఫీ, ఇమ్యూనోథెరఫీ అందిస్తారు. ఓరల్ కేన్సర్ నోటిలో దుర్వాసన, పుండ్లు, నోటి నుంచి రక్తం పడటం, మింగుడు పడకపోవడం, చెడువాసన రావడం వంటి లక్షణాలతో బయటపడుతుంది. వీరిలో ఒకటోదశలో గుర్తిస్తే 95శాతం, రెండోదశలో గుర్తిస్తే 85శాతం, మూడోదశలో గుర్తిస్తే 62-70శాతం వైద్యంతో బయట పడేందుకు అవకాశం ఉంది. నాలుగోదశలో గుర్తిస్తే పదిశాతం మేర మాత్రమే ప్రాణాలతో బయటపడేందుకు అవకాశం ఉంది. వీరికి సర్జరీ ,రేడియేషన్, ఒక్కోసారి కీమో థెరఫి కూడా చేయించాల్సి ఉంటుంది.



# హైదరాబాద్ వార్త

## నామినేటెడ్ పదవుల కోసం ఆశావహుల ఎదురుచూపులు

-సింఎం రేవంత్‌ను ప్రసన్నం చేసుకునే పనిలో నేతలు

**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్త సర్కార్ కొలువు దీరింది. పదేళ్లుగా పదవుల కోసం ఎదురుచూస్తున్న కాంగ్రెస్ నేతలు ఇక నామినేటెడ్ పోస్టుల కోసం పరుగులు మొదలు పెట్టారు. గత బిఆర్ఎస్ సర్కార్‌లో కార్పొరేషన్ చైర్మన్లుగా అత్యధికంగా నగరవాసులకు దక్కించుకోగా, ఇదే తరహాలో రేవంత్‌రెడ్డి సర్కార్‌లోనూ గ్రేటర్ హైదరాబాద్‌కు ప్రాధాన్యత ఉంటుందని ఆరాటపడుతున్నారు. మంత్రులతో పాటు రాష్ట్ర స్థాయి, ఢిల్లీలో తమకున్న పరిచయాలతో ఆశావాహులు తెగ పావులు కదుపుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 24 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానం కూడా సొంతం చేసుకోలేకపోయింది.ఇక్కడ బిఆర్ఎస్ 16 స్థానాల్లో, ఎంఐఎం 7, బిజెపి ఒక్కస్థానంతో సరిపెట్టుకోగా, గ్రేటర్‌లో కాంగ్రెస్ పూర్తిగా తుడిచిపెట్టుకొనిపోయింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఈ పరిస్థితి ఉండడం ఆ పార్టీకి మింగుడుపడడం లేదు. దీంతో ఇక్కడ పార్టీని బలోపేతం చేయడంతో పాటు గ్రేటర్ నేతలకు కీలకమైన పదవులు లభించే అవకాశాలు లేకపోలేదు.ఈ నేపథ్యంలో రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో గ్రేటర్ నుంచి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మల్కాజ్‌గిరి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చెందిన మైనంపల్లి హనుమంతరావుకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి మంత్రివర్గంలో తీసుకుంటారని ప్రచారం జరుగుతోంది.నాంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి గెలుపు అంచులవరకు వెళ్లిన కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు ఫిరోజ్‌ఖాన్‌కు కీలక పదవి దక్కే అవకాశాలు లేకపోలేదు. మొన్నటి ఎన్నికల్లో పోటీచేసి ఓటమి చెందిన పార్టీ అభ్యర్థులు, ఎన్నికల్లో టికెట్ దక్కని నేతలు, సీనియర్ కాంగ్రెస్ నేతలు ఒక్క ఛాన్స్ అంటున్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, పిసిసి కార్యదర్శి లక్‌పతి యాదగిరిగౌడ్, యూత్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్‌కుమార్‌యాదవ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బలమూరి వెంకట్, యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మోతె రోహిత్, ఖైరతాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్ తదితరులు ఎన్నో ఏళ్లుగా పార్టీకి సేవలందిస్తున్న నాయకులు ఇప్పుడు తమ పార్టీ అధికారంలోకి రావడంతో ఇక పదవుల కోసం పరుగులు పెడుతున్నారు. ఇటీవల బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియమించిన 54 కార్పొరేషన్ చైర్మన్లను తొలగించింది. కేబినెట్ హోదా కలిగిన పదవులతో పాటు జిల్లా స్థాయి కార్పొరేషన్లు, మార్కెట్ కమిటీలు, దేవాలయాల కమిటీలు..అనేకం ఉన్నాయి. రాష్ట్ర స్థాయి కేబినెట్ హోదా కలిపి కార్పొరేషన్ చైర్మన్ పదవుల కోసం ఇప్పుడు కాంగ్రెస్ లీడర్లుల అనేక మంది పోటీ పడుతున్నారు. వివిధ సమీకరణలతో ఒక్క ఛాన్స్ అంటున్నారు. పార్టీ కోసం శ్రమించిన వారు వేట ముమ్మరం చేశారు. వారిలో ఒసి, బిసి, ఎస్సీ, ఎస్టీ సమీకరణలతో ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులపై దృష్టిపెట్టింది. దీంతో ఆశావాహులు తమ ప్రయత్నాలను మరింత ముమ్మరం చేశారు. రేవంత్‌రెడ్డి సర్కార్ లోనూ గ్రేటర్ హైదరాబాద్‌కు నామినేటెడ్ పోస్టుల్లో పెద్దపీట వేస్తారా? గ్రేటర్ నేతలకు ఎంత మందికి పోస్టులు దక్కుతాయే తెలియాలంటే మరికొంత కాలం వేచి ఉంచాల్సిందే.

## పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ జాగ్రత్తగా నిర్వహించాలి

-కౌంటింగ్ కేంద్రంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలి

- ఏఆర్‌వోల సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**హైదరాబాద్, మే 30,ప్రభాతవార్త:** జూన్4న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ఎట్ల లెక్కింపు అప్రమత్తంగా నిర్వహించాలని ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా నిబంధనలు, ప్రకారం పగడ్బంధీగా నిర్వహించాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో పార్లమెంట్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుపై ఏఆర్‌వోలతో నిర్వహించిన సమావేశం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం 7 సెగ్మెంట్లలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు 7టేబుల్స్ ఏర్పాటు చేసి ఖచ్చితత్వంతో వేగంగా పూర్తిచేయాలని అదేశించారు. ఈవిఎం ఓట్ల లెక్కింపు కంటే ముందే పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభం అవుతుందన్నారు. స్ట్రాంగ్‌రూమ్ నుంచి పోస్టల్ బ్యాలెట్‌లను ఉదయం 6గంటలకు తీసుకువచ్చి 8గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ వీడియోగ్రఫీ చేయడం జరుగుతుందని పోస్టల్ బ్యాలెట్ కవర్ ఓపెన్ చేసి ,డిక్లరేషన్ వ్యాలీడ్ ,ఇన్‌వ్యాలీడ్ ఓట్లను వేరేచేసి జాగ్రత్తగా బండల్స్‌వేరు చేసి లెక్కింపుకు సిద్ధం చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఎక్కడ కూడా పొరపాటు లేకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలన్నారు. ఈసమావేశంలో డిఆర్‌వో వెంకటాచారి, ఈడిఎం రజిత , ఎలక్షన్ తహసీల్దార్ జహురొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## ఎండ వేడికి జనం విలవిల

**హైదరాబాద్, మే 30 ప్రభాతవార్త :** వానలతో మొన్నటి వరకు చల్లబడిన గ్రేటర్ వాతావరణం మళ్లీ ఒక్కసారిగా వేడెక్కింది. రెండు మూడు రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు ఏకంగా 40 డిగ్రీలు దాటి నమోదవుతుండటంతో పగటి పూట జనం బయటకు వచ్చేందుకు జంకుతున్నారు.ఎండ భగభగలాడింది. ఆకాశం నుంచి నిప్పుల వాన కురుస్తుందా అన్నట్లు సెగాలులు వీస్తున్నాయి. ఎండ వేడికి జనం విలవిలలాడారు. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్టంగా 41డిగ్రీలు, కనిష్టం 28 డిగ్రీల సెల్సియస్, గాలిలో తేమ 32శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా జూన్ 1, 2వ తేదీల్లో గ్రేటర్‌కు వర్షసూచన ఉన్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## దశాబ్ది ఉత్సవాలకు సిద్ధమైన భాగ్యనగరం





**హైదరాబాద్, మే30 ప్రభాతవార్త** రాష్ట్ర అవతరణ దిన్సోవాలకు భాగ్యనగరం సిద్ధమవుతోంది. ప్రత్యేక తెలంగాణ పదేళ్ల సంబరాలు అంబరమంటేలా జూన్ 2న ఆరంభం కానున్నాయి.వేడుకలకు ట్యాంక్‌బండ్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతోంది.ఈ సందర్భంగా ట్యాంక్ బండ్‌పై పండుగ వాతావరణాన్ని తలపించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ట్యాంక్ బండ్ పరిసరాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. సందర్శకులను ఆకట్టుకునే ప్రదర్శనలు, ఆట వస్తువులు, ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. వివిధ జిల్లాల సాంస్కృతిక కళా బృందాలతో కార్నివాల్ ప్రదర్శనలు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాన వేదికపై శాస్త్రీయ, జానపద, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్ర అధికారిక గేయం జయ జయహే తెలంగాణపై పోలీసు సిబ్బందితో ప్రదర్శన నిర్వహించనున్నారు. బాణసంచా పేలుస్తూ ఉత్సవ అనుభూతి పొందేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ట్యాంక్ బండ్‌పై దాదాపు 80 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో రాష్ట్రంలోని హస్తకళలు, స్వయం సహాయక బృందాలు తయారు చేసే వస్తువులు, చేనేత ఉత్పత్తులు, నగరంలోని పలు ప్రముఖ హోటళ్ల ఫుడ్ కోర్టులు ఉండనున్నాయి. దీనికి సంబంధించిన ఏర్పాట్లను గురువారం సాయంత్రం ఉన్నతాధికారులు పరిశీలించారు.



చిరు జీవితాలకు సకటం..బ్రేక్ పడిందంటే ప్రాణగండం

## మనోవేదనతో యువతి ఆత్మహత్య

**కుత్బుల్లాపూర్, మే 30 ప్రభాతవార్త** కొన్ని నెలలు వెంటపడి తాను ప్రేమించానంటూ తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడు. ఒప్పుకునేవరకు వెంటపడ్డాడు. యువకుడి మొండిపట్టును చూసి ఒప్పుకున్న యువతి తనతల్లిదండ్రులకు ప్రేమ విషయం తెలిపి ఇరువురి అంగీకారంతో పెళ్లికి అంగీకరించేలా చేశాడు. అనంతరం తన ప్రియురాలిపై మాసనిక, శారీరక వేధింపులను అధికంచేస్తూ తరచూ రోడ్డుపైనే కొడుతుండటంతో ఆయువతి తీవ్ర అవమానికి గురైంది. ఇత తరుణంలో తాను ప్రేమించడం లేదంటూ ,పెళ్లి చేసుకోనంటూ ఎదురు తిరగటంతో అయోమయానికి గురైన ఆ యువతి మరణవాగ్మూళాన్ని రాతి మృతిచెందిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే...గాజులరామారం రోడ్డు ఎన్ఎల్‌బి నగర్‌కు చెందిన బాలబోయిన అఖిల(22) జీడిమెట్లలోని ఓ ప్రైవేట/కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. షాపూర్‌నగర్‌కు చెందిన అఖిల్ సాయిగౌడ్ ప్రేమిస్తున్నానంటూ అఖిల వెంటపడి వేధించాడు. ఈ విషయం అఖిల తన తల్లిదండ్రులతో చెప్పి ఇరు వర్గాలు పెళ్లికి అంగీకరించేలా చేశారు. అయితే గత మూడు నెలలుగా అఖిల్ సాయిగౌడ్ అఖిలను తీవ్రంగా వేధించటంతో పాటు రోడ్డుపైనే కొన్ని మార్లు కొట్టడం జరిగింది. ఇదే తరుణంలో తాను అఖిలను పెళ్లిచేసుకోనంటూ పెళ్లికి నిరాకరించడంతో ఆమె తీవ్ర మనోవేదనకు గురై 14పేజీల లేఖరాసి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అఖిల తండ్రి కుమార్ తీవ్రమనోవేదనకు గురై జీడిమెట్ల పోలీసులను ఆశ్రయించాడు. జీడిమెట్ల సబ్ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నోటీసు పంపినందుకు వ్యక్తిపై దాడి

**సికింద్రాబాద్, మే 30 ప్రభాతవార్తః** అవసరానికి ఇచ్చిన సొమ్ము తిరిగివ్వాలని నోటీసు ఇచ్చినందుకు దాడిచేసిన వ్యక్తిపై చిలకలగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం మెట్టుగూడ ఆలుగడ్డబావికి చెందిన గడప సాయయ్య భార్య సంయుక్త వద్ద ఆదే ప్రాంతానికి చెందిన మిథిలేష్ తన అవసరానికి కొంత సొమ్ము తీసుకున్నాడు. గడువు తీరిపోతున్నా తిరగివ్వడం లేదని, వెంకటనే ఇవ్వాలని కోరుతూ లీగల్ నోటీసు పంపారు. మే 25న ఉదయం ఆరుగంటలకు మిథిలేష్ సారయ్య నివాసానికి వచ్చి నోటీసు ఎందుకు పంపారని నిలదీశాడు. తన భార్య ఇంట్లో లేదని వచ్చిన తరువాత మాట్లాడుకోవాలని చెప్పగా మిథిలేష్ వెళ్ళిపోయాడు. తిరిగి ఏడు గంటలకు తన సోదరి హర్షిత, హర్షిత భర్త (కానిస్టేబుల్)తో పాటు వచ్చి సారయ్యపై దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో కూడా ఇలాగే జరిగితే షీటీంకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సంఘటనపై హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం, ఈస్ట్‌జోన్ డీసీపీ, చిలకలగూడ ఏసీపీలకు కూడా ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని చిలకలగూడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భారీగా డ్రగ్స్ పట్టివేత...నిందితుల అరెస్ట్



**హైదరాబాద్, మే30, ప్రభాతవార్త:** గుట్టు చప్పుడు కాకుండా నగరంలో ఈవెంట్‌లకు మాదకద్రవ్యాలు విక్రయిస్తున్న ముఠాను శంషాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ డ్రగ్స్‌ను నిందితులు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసినట్లు తెలిసింది. ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం, మహారాష్ట్రకు చెందిన తృప్తి ప్రభాకర్ హోకం(21), మధ్యప్రదేశ్‌కు చెందిన అనుభవ్ సక్సేనా(24) ముఠాను ఏర్పాటు చేసుకుని, హైదరాబాద్‌లో పలువురు ఈవెంట్ నిర్వహకులకు డ్రగ్స్‌సరఫరా చేస్తున్నారు. వీరి ముఠాలో మహిళ కూడా ఉన్నట్లు సమాచారం. సన్‌సిటీ ప్రాంతంలో మోర్ సూపర్ మార్కెట్ వద్ద ఎండిఎంఏ డ్రగ్‌ను విక్రయిస్తుండగా విషయం తెలుసుకున్న పోలీసులు ప్రభాకర్, అనుభవ్‌లను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వీరి నుంచి రూ.20లక్షలు విలువ చేసే 270 గ్రాముల ఎండీఎంఏ మత్తుపదార్థాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు డ్రగ్స్ ఎక్కడనుంచి వచ్చాయనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. చంద్రాపూర్ నుంచి సాబర్ అనే వ్యక్తి నుంచి కొరియర్ ద్వారా తీసుకువచ్చి నగరంలో విక్రయిస్తున్నట్లు నిందితులు తెలపడంతో వారిని రిమాండుకు తరలించారు.

## వార్తా కథనంపై కదిలిన హెచ్‌ఎండిఏ యంత్రాంగం

-కబ్జాకు గురైన మియాపూర్ ప్రభుత్వ భూముల స్వాధీనం

-ప్రభుత్వ భూమిలో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా జిహెచ్‌ఎంసికి లేఖ : డిప్యూటీ ఏస్టేట్ ఆఫీసర్ దివ్యారెడ్డి



మియాపూర్ సర్వేనెంబరు 101లో అక్రమంగా చేపట్టిన నిర్మాణాన్ని కూల్చివేస్తున్న దృశ్యం



దీప్తిశ్రీనగర్‌ను ఆనుకొని అక్రమంగా నిర్మించిన మరో భవనాన్ని కూల్చివేస్తున్న దృశ్యం

**సైబరాబాద్ ప్రతినిధి, మే 30 ప్రభాతవార్త** మియాపూర్‌లో వేలకోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూముల ఆన్యాక్రాంతంపై ప్రభాతవార్త ప్రచురించిన కథనంతో అధికారుల్లో చలనం వచ్చింది. ప్రభుత్వ భూములను ఆక్రమించి మియాపూర్ సర్వే నెంబరు 100,101ల్లో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేతలను హెచ్‌ఎండిఏ అధికారులు ఎట్టకేలకు ప్రారంభించారు. శేరిలింగం పల్లి మండలం మియాపూర్‌లో హెచ్‌ఎండిఏ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూముల కబ్జాలపై ప్రభాతవార్త గతకొన్ని రోజులుగా వరుస కథనాలను ప్రచురించింది. ప్రభుత్వ భూముల్లో చేపడుతున్న ఆక్రమ నిర్మాణాలపై ఆధారాలతో మే 25వ తేదీన ప్రభాతవార్త సంచికలో "కబ్జారాయుళ్ల కొమ్ముకాస్తున్న హెచ్‌ఎండిఏ..- గాలిలో దీపంగా మియాపూర్ భూముల రక్షణ" పేరుతో కథనం ప్రచురితమైంది. ప్రభాతవార్త కథనంపై స్పందించిన హెచ్‌ఎండిఏ ఉన్నతాధికారులు మియా పూర్ సర్వే నెంబరు 101ల్లోని ప్రభుత్వ భూముల్లో చేపడుతున్న అక్ర మ నిర్మాణాల మీద గురువారం చర్యలకు ఉపక్రమించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపడుతున్న అక్రమ నిర్మాణాలను జెసిబిల కూల్చివేశారు. హెచ్‌ఎండిఏ ఎస్టేట్ ఆఫీసర్ వీరారెడ్డి ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ సంతోష్, సైట్ ఆఫీసర్ గౌతం తమ సిబ్బంది తో కలి సి అక్రమ నిర్మాణాల కూల్చివేత చేపట్టారు. మియాపూర్ లోని సర్వే నెంబరు 101లో అక్రమంగా పుట్టుకు వచ్చిన పలు నిర్మాణాలను తొలగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎస్టేట్ ఆఫీసర్ దివ్యారెడ్డి మాట్లాడుతూ మియాపూర్ సర్వే నెంబరు 100,101ల్లోని ప్రభుత్వ భూమిని కొందరు కబ్జాదారులు ప్రైవేటు సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకొని, జీహెచ్‌ఎంసీ నుంచి అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ భూమిలో చేపడుతున్న నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులకు లేఖ రాసినట్లు తెలిపారు. ఈ భూములను రిజిస్ట్రేషన్ చేయవద్దని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి సైతం తెలియజేశామన్నారు. ఇటువంటి నిర్మాణాలను గుర్తించి ఆదిలోనే అడ్డుకునే ప్రక్రియను హెచ్‌ఎండిఏ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది విస్మరిస్తున్న కారణంగా ఆక్రమణలు కొనసాగుతున్నాయని అన్నారు.

హెచ్‌ఎండీఏ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను ఎట్టిపరిస్థితిలో ఉపేక్షించేది లేదన్నారు. మి యాపూర్ సర్వే నెంబరు 100,101ల్లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని పూర్తిగా స్వాధీనం చేసుకునే వరకు కూల్చివేతలు కొనసాగుతాయన్నారు.

## జూపార్కులో ఖడ్గ మృగాలు కోసం రాత్రి ఎన్‌క్లోజర్ ఏర్పాటు



జూపార్కులోని ఖడ్గ మృగాలు

**చార్మినార్,మే 30 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులోని ఐదు ఖడ్గ మృగాలు కోసం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రాత్రి ఎన్‌కోజ్లర్ ఏర్పాటు చేస్తున్నది..ఇందుకు సంబంధించిన పనులు జూపార్కులో గురువారం ప్రారంభం అయ్యాయి.జూపార్కులో ప్రస్తుతం ఐదు ఖడ్గ మృగాలు ఉన్నాయి. సూరజ్,సరస్వతి దంపతుల ఖడ్గ మృగాలకు సాయి విజయ్ (12)నంద (6),ప్రేమ (1) ఖడ్గమృగాలు జన్మించాయి.కాగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఆంధ్రప్రదేశ్,తెలంగాణ) సంస్థ ఐదు ఖడ్గ మృగాలు కోసం జూపార్కులో నైట్ ఎన్‌క్లోజర్‌ను నిర్మించటానికి ముందుకు వచ్చింది.నైట్ ఎన్‌క్లోజర్ నిర్మించటానికి దాదాపు ముప్పై ఐదు లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది.జూపార్కులో గురువారం నైట్ ఎన్‌క్లోజర్ నిర్మాణం కోసం పనులు ప్రారంభం అయ్యాయి.ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఆంధ్రప్రదేశ్,తెలంగాణ) సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.అనిల్ కుమార్,డిజిఎం .కుమార్,జూనార్కు క్యూరేటర్ డాక్టర్.ఎస్.హీరావత్,పిఆర్ఓ మహ్మద్ హనీఫ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ కేటాయింపుల్లో రెండుసార్లు లబ్ధి పొందిన జాబితాపై చర్యలు తీసుకోవాలి : సతీష్




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ శ్రేణులు

నిజాంపేట్, మే 30, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా పరిధిలో డబుల్ బెడ్ రూమ్ అబ్ధిదారుల ఎంపికలో రెండోసారి లబ్ధి పొందిన వారి ఇళ్ల మంజూరు తక్షణమే రద్దుచేసి అర్హులైన వారికి ఇవ్వాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం లబ్ధిదారుల ఎంపిక జాబితాపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని అలాగే రెండు సార్లు డబుల్ బెడ్‌రూమ్ లబ్ధి పొందడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు ఆకుల సతీష్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. గురువారం డబుల్ బెడ్ రూమ్ కేటాయింపులోన్ల రెండుసార్లు లబ్ధి పొందిన జాబితాపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ కోరుతూ ఆధారాలతో సహా బయటపెట్టడమే కాకుండా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ఒకరికి మాత్రమే డబుల్ బెడ్ రూమ్ లక్కీ డ్రాలో పొందడానికి అవకాశం ఉంది. కానీ నాలుగు ఇండ్లు రెండు కుటుంబాలకు చెందినవారే కావడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. పెళ్ళి కానీ అమ్మాయికి కూడా డబుల్ బెడ్‌రూమ్ ఏ విధంగా కేటాయిస్తారన్నారు. ఎంపిక అంతా కూడా పారదర్శకంగా జరగలేదని ఈ కొద్ది పార్టీ సమాచార సేకరణతో అర్థం అవుతుందన్నారు. డబుల్ బెడ్ రూమ్‌ల ఎంపిక, లబ్ధిదారుల జాబితా మరొకసారి పూర్తి స్థాయిలో విచారణ జరపాలని, నిజమైన లబ్ధిదారులకే డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలని కోరారు.

## తెలంగాణ రాజముద్రలో చిహ్నలను తొలగించడం సరైంది కాదు : నర్సింహ్మ ముదిరాజ్



తెలంగాణ రాజముద్రను తొలగించ కూడదని కేటీఆర్ నిరసనలో ఉద్యమ నేతలు పద్మారావు గౌడ్, నరి స్ంహ్మా ముదిరాజ్ తదితరులు

కంటోన్మెంట్,మే 30 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ కుట్రతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా రాజముద్రను మార్పు చేయాలని తీసుకున్న నిర్ణయం సరైంది కాదని తెలంగాణ ఉద్యమ నేత, జిహెచ్ఎంసి మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నర్స్ంహ్మా ముదిరాజ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అధికార ముద్రలో చార్మినార్, కాకతీయ కళాతోరణాన్ని తొలగించాలని తీసుకున్ననిర్ణయం సరైంది కాదని గురువారం చార్మినార్ వద్ద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తలపెట్టిన నిరసన కార్యక్రమానికి సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, జిహెచ్ఎంసి మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నర్స్ంహ్మా ముదిరాజ్‌లతో పాటు వందలాది మంది బిఆర్ఎస్ కార్యకర్తలు తరలి వెళ్ళారు. చారిత్రాత్మక చిహ్నాలను చార్మినార్ తొలగించడంతో తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు అవమానం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లోగో మార్చడం సరైంది కాదన్నారు.

## రైల్వే టిటిఇపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



రైల్వే మహిళా టిటిఇ హనీని పరామర్శించిన మజ్దూర్ యూనియన్ నేతలు రవిందర్ తదితరులు

**కంటోన్మెంట్,మే 30 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గోరక్ పూర్ ఎక్స్‌ప్రెస్‌లో విధి నిర్వాహనలో ఉన్న మహిళా టీటీఈని దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి రవిందర్ డిమాండ్ చేశారు. రైల్వే బోగిలో విధులు నిర్వహి స్తున్న మహిళా టీటీహని వి.జే.పై అగంతకులు దాడి చేశారు. గాయా లపాలైన టీటీహని గురువారం లాలాగూడలోని రైల్వే ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న దక్షిణ మధ్య రైల్వేమజ్దూర్ యూ నియన్ నాయకులు ఆమెను పరామర్శించారు. గాయాలపాలైన టీటీ ఈకి మెరగైన వైద్య సేవలు అందించాలని రైల్వే డాక్టర్లకు విజ్ఞప్తి చేశా రు. ఈ కార్యక్రమంలో జోనల్ అధ్యక్షులు మురళీధర్, నాయకులు చిలుక స్వామి, నాగలక్ష్మి, నరి స్ంహ్మా రెడ్డి, రాజిరెడ్డి, వినేయ్, కుమా ర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మైనంపల్లి



బొల్లారం హన్‌మాన్ దేవాలయం మాజీ చైర్మన్ శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావ్

కంటోన్మెంట్,మే 30 ప్రభాతవార్త:

కంటోన్మెంట్ బొల్లారం డౌటన్ బజార్‌కు చెందిన శ్రీ హన్‌మాన్ దేవాలయ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నేత ఈ నెల 22న గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గురువారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్, ఆలయ మాజీ చైర్మన్ శ్రీనివాస్ మృతి చెందడం పట్ల కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు ఏర్పడిందన్నారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంటోనె మ్రంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయ ప్రకాశ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహన్, రవిందర్, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో పవళింపు సేవ



స్వామివారి పవళింపు సేవ నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి,మే 30 ప్రభాతవార్త:** చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం రాత్రి స్వామివారికి పవళింపు సేవ కార్యక్రమం జరిగింది. ఆలయం వ్యవస్థాపక వంశీయులు స్వర్గీయ గుడిదేవుని రాజేంద్రనాథ్ గౌడ్ కుమారుడు, ఆలయం వంశీయుకులు గుడిదేవుని శ్రీనాథ్‌గౌడ్ -కీర్తి దంపతులు, ఈవో కె.రామాంజనేయుల సమక్షంలో ఈ ఉత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే.

## ఆర్టీసి కార్మికుల సమస్యలపై సిఎంతో చర్చిస్తా : ప్రొఫెసర్ కోదండరామ్

చిక్కడపల్లి, మే 30 ప్రభాతవార్త:

ఆర్టీసి సంస్థకు సంబంధించిన అంశాలతో పాటు కార్మికులకు సంబంధించిన సమస్యలను సిఎం రేవంత్‌రెడ్డి వద్ద ప్రస్తావించి త్వరితగతిన పరిష్కరించే విధంగా తనవంతు కృషి చేస్తానని తెలంగాణ జనసమితి అధినేత(టిజెఎస్) చైర్మన్ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ పేర్కొన్నారు. గురువారం ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించి సమస్యలను గురించి పూర్తిగా వివరించారు. ఆర్టీసి స్థితిగతులు, యూనియన్‌ల పునరుద్దరణ, ప్రభుత్వంలో విలీనం, కార్మికులకు రావాల్సిన బకాయిలు రెండు పిఆర్‌సీలు ఇప్పించాలని థామస్‌రెడ్డి కోరారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న 2017, 2021 పిఆర్సీ,11 డిఎల ఏరియర్స్‌లను వెంటనే పరిష్కరించాలని, 2013కు సంబంధించిన 50శాతం బాండ్ డబ్బులను మిగిలిన ఉద్యోగులకు వెంటనే చెల్లించాలని , ప్రస్తుతం ఉన్న చట్టబద్దత లేని సంక్షేమ కమిటీలను రద్దుచేసి ట్రేడ్‌యూనియన్స్‌ను పునరుద్దరించాలని, ఉద్యోగుల విలీన ప్రక్రియను వెంటనే పూర్తిచేయుటకు చొరవ తీసుకోవాలని, ఆర్టీసిలో అన్ని విభాగాలలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీచేయడంతో పాటు కొత్త బస్సులను కొనుగోలు చేయాలని, సిసిఎస్, పిఎఫ్ బకాయిలను వెంటనే సంస్థలకు చెల్లించాలని, హయ్యర్ పెన్షన్ కోసం సర్వీస్‌లో ఉన్న ఆర్టీసి ఉద్యోగులకు వారి ఖాతా నుంచి పిఎఫ్‌లో జమచేయాని, హయ్యర్ పెన్షన్ పొందడానికి తగు చర్యలు తీసుకోవాలని, ఆర్టీసిలో వివిధ రకాల పేర్లతో కన్సల్టెన్సీల పేరుతో రిటైర్డ్ ఉద్యోగులను వెంటనే తొలగించాలని కోరారు. డిపోలలో చార్టర్డ్ డ్యూటీకి వచ్చి రిపోర్టు చేసిన క్రివ్ ఏదేని కారణం చేత డ్యూటీని పంపనిచో ఆ రోజుకు అటెండన్స్ తప్పనిసరిగా ఇవ్వాలని కోరారు. మానవీయ కోణంలో సమస్యలను పరిశీలించిపరిష్కరించడానికి చర్యలు తీసుకుని అధికారులకు తగు ఆదేశాలిచ్చి సమస్యల పరిష్కారంచేయాలని కోరారు.తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసి కార్మికుల పాత్ర మరువలేనిదని,తెలంగాణ సాధనకు ముందు వరుసలో ఉండి తెలంగాణ కోసం పోరాటం చేసింది ఆర్టీసి ఉద్యోగులేని, కాబట్టి తెలంగాణ ఉద్యమకారుల జాబితాలో తెలంగాణ ఆర్టీసి యూనియన్ నాయకులను ముఖ్యంగా ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మారంరెడ్డి థామస్‌రెడ్డిని తెలంగాణ ఉద్యమకారుల జాబితాలో చేర్చాలని, తగిన గౌరవం కల్పించాలని కోరారు.



టిజెఎస్ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసిన ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి తదితరులు

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖకు మంత్రిని నియమించాలి : ఆర్‌పిఐ




సమావేశంలో మాట్లాడుతున్న బి.మహేష్‌బాబు

సైఫాబాద్, మే 30 ప్రభాతవార్త:

రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 6 నెలలు గడుస్తున్నప్పటికి సాంఘిక సంక్షేమ శాఖకు మంత్రి లేకపోవడం పట్ల దళితులు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారని భారత రిపబ్లికన్ పార్టీ (ఆర్‌పిఐ) ఆవేదన వ్యక్తం చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా దళితులు పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షుడు బి.మహేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి ఎం.దుర్గాప్రసాద్, జాతీయ కార్యదర్శి సి.హెచ్.బాలకృష్ణ, మైనార్టి నాయకుడు సనాఉల్లాఖాన్ చెప్పారు. గురువారం నాడిక్కడ జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తక్షణమే రేవంత్‌రెడ్డి స్పందిస్తూ సాంఘిక సంక్షేమ శాఖకు మంత్రిని నియమించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఎస్సీ కార్పోరేషన్‌ను పునరుద్దరించి, అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు మంజూరు చేయాలని, పరిశ్రమ శాఖలో గత మూడేళ్ళ నుంచి 1700 కోట్ల రూపాయల సబ్సీడీలు విడుదల కాక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. వివిధ కళాశాలల్లో డిగ్రీలు పూర్తి చేసిన విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో సర్టిఫికేట్లు పొందలేని స్థితిలో ఉన్నారని, అంబేద్కర్ విదేశీ విద్యా పథకం కింద విడుదల కావాల్సిన గ్రాంట్ విడుదల కాక విదేశాలకు వెళ్ళిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ నిధి 20 లక్షలకు పెంచి అర్హులైన వారికి చెల్లించాలని, ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు గత రెండు సంవత్సరాల నుంచి బిల్లులు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈడబ్ల్యూఎస్ పథకం ప్రకారం 8 లక్షలకు పెంచిన విధంగా ఎస్సీ, ఎస్టీలకురెండు లక్షల నుంచి 8 లక్షలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. పై డిమాండ్లపై సిఎం ప్రత్యేకంగా అన్ని సమస్యలను పరిష్కారించాలని వారు కోరారు.

## అయోధ్య రాముడిని దర్శించుకున్న నేతలు

### -మళ్లీ ప్రధానిగా నరేంద్ర మోడీ : బొక్క బాల్ రెడ్డి



అత్తాపూర్ మే30,ప్రభాతవార్త :

అయోధ్యలో ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా ప్రచారానికి వెళ్లిన రాష్ట్ర ముఖ్యనేతలు అయోధ్యలోని శ్రీ బాలరాముని దర్శించుకున్నారు.గురువారం బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణతో కలిసి రాజేంద్రనగర్ సీనియర్ నేత బొక్క బాల్ రెడ్డి అయోధ్యలోని బాలరాముడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ....అయోధ్యలో నరేంద్ర మోడీ గెలుపు కోసం ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని కేంద్రంలో మూడవ సారి బిజెపి ప్రభుత్వం రాబోతుందని మళ్లీ ప్రధానిగా నరేంద్ర మోడీ కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యనేతలు ఉన్నారు.

## ఇందిరాపార్క్ ధర్నాను విజయవంతం చేయాలి

### -బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్

**అత్తాపూర్ మే30,ప్రభాతవార్త :** ఫోన్ ట్యాపింగ్ దోషులను కఠినంగా శిక్షించాలని బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ డిమాండ్ చేశారు.గురువారం శ్రీధర్ మాట్లాడుతూ...వ్యక్తిగత స్వేచ్ఛను హరించే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడితే రాష్ట్ర ప్రభుత్వం సరైన విధంగా దర్యాప్తు చేసి దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ నేడు (శుక్రవారం) ఇంద్రపార్క్ ధర్నా చౌక్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అధ్యక్షతన ధర్నా కార్యక్రమ నిర్వహించడం జరుగుతందని పేర్కొన్నారు.కావున రాజేంద్రనగర్ నియోజకవర్గ బిజెపి నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## నేడు నిజాంపేట్ పరిధిలో విద్యుత్ ఉండని ప్రాంతాలు..

నిజాంపేట్, మే 30, ప్రభాతవార్త

నేడు ఉదయం 11కేవీ కెఎన్ఆర్ పీడర్‌లో నేడు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు కెఎన్ఆర్ కాలనీ, ఉన్నతి బిల్‌టెక్, గాయత్రి టవర్స్, విజ్ఞాన్ స్కూల్ రోడ్ వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖకు సహకరించాలని నిజాంపేట్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

## ప్రపంచ శాంతి కోసం "ఖగోళ యాత్ర "



యాత్ర కరపత్రం ఆవిష్కరిస్తున్న పద్మనాభచార్యులు, శర్మ ,సంపత్, శైలజ,అరుణ తదితరులు

హైదరాబాద్, మే 30,ప్రభాతవార్త:

ప్రపంచశాంతి కోసం భూమండల ప్రదక్షిణలు చేసేందుకు "ఖగోళయాత్ర ' నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భద్రాచలం శ్రీరామ టెంపుల్ యుఎస్ఏ ప్రతినిధులు అర్చకం పద్మనాభ ఆచార్యులు మాట్లాడుతూ అమెరికాలో భద్రాచలంలోని శ్రీరాముడి ఆలయం వలే అమెరికాలోనూ ఆలయం నిర్మిస్తున్నామని తెలిపారు. ఈనేపథ్యంలో అంతకంటే ముందు ప్రపంచం మొత్తం ప్రదక్షణలు చేసి పూజలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈనేపథ్యంలో ఆగస్టు 17న ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ప్రారంభమై ..సెప్టెంబర్ 17న భద్రాచలంలో ముగుస్తుందన్నారు. భూమి యొక్క అష్టదశల్లో ఈయాత్ర కొనసాగుతుందన్నారు. మొదటగా కాంబోడియా -ఆస్ట్రేలియా -సౌతాఫ్రికా -అర్జెంటీనా -అమెరికాలోని కాలిఫోర్నియా-అలస్కా -ఐస్‌లాండ్ -జపాన్ వరకు వాయు మార్గం ద్వారా యాత్ర సాగుతుందన్నారు. ఒక్కో ప్రాంతంలో మూడురోజులపాటు ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం మరోప్రదేశానికి బయలుదేరుతామన్నారు. ఇలా నెలరోజులపాటు యాత్ర నిర్వహించి చివరకు సెప్టెంబర్ 17న భద్రాచలం చేరుకోనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో శర్మ,సంపత్, శైలజ, అరుణ, కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## హీరో సుధీర్‌బాబును సత్కరించిన రాంబాబు



హీరో సుధీర్‌బాబును సత్కరిస్తున్న దిడ్డి రాంబాబు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** హీరో సుధీర్‌బాబును ఆల్ ఇండియా కృష్ణ మహేష్ సేన జాతీయ అధ్యక్షులు దిడ్డి రాంబాబు సత్కరించారు. గురువారం అమీర్‌పేట్‌లోని ఏషియన్ సత్యం మాల్ నందు సుధీర్‌బాబు హీరోగా నటించిన హరోం హర చిత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు సుధీర్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా కృష్ణ మహేష్‌సేన సుధీర్‌బాబును బొకేతో సత్కరించి, ఆయన నటనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, రాజిరెడ్డి, వెంకటేష్‌యాదవ్, జంగయ్యగౌడ్, సురేష్‌గౌడ్, సిద్దిరాజు, శ్రీధర్, సాయికుమార్‌తో పాటు సూపర్‌స్టార్ కృష్ణ మరియు మహేష్‌బాబు అభిమానులు పాల్గొన్నారు.

## తోట ముత్యాలమ్మ ఆలయంలో సునిత మహేందర్ రెడ్డి పూజలు



పూజలు చేస్తున్న సునిత మహేందర్ రెడ్డి

అల్వాల్, మే 30 ప్రభాతవార్త:

మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి సునిత మహేందర్ రెడ్డి గురువారం తోట ముత్యాలమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. అల్వాల్ రైతు సేవా సహకార సంఘం మాజీ చైర్మన్ తోట దేశ్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించే విధంగా దీవించాలని అమ్మవారికి ఆమె పూజలు చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలుతో పాటుగా పెద్ద సంఖ్యలో కొబ్బరి కాయలు కొట్టి అమ్మవారికి నైవేద్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోజి రెడ్డి, మదుసూదన్ రెడ్డి, నర్స్ంహ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కిషన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్ ప్రైవేట్ యూనివర్సిటీకి ప్రభుత్వ భూమి కేటాయిస్తే పోరాటం తప్పదు : ఎస్ఎఫ్ఐ సభ్యులు




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ సభ్యులు

జీడిమెట్ల, మే 30, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం గ్రామం సర్వే నెంబర్ 411, 412, 413, 427,428 వివిధ సబ్ డివిజన్‌లో ఉన్న 5.05 ఎకరాల భూమిని కేఎల్ యూనివర్సిటీకి 2014 నుండి 2018 మధ్య కాలంలో రైతుల వద్ద నుండి పట్టా భూములు కొనుగోలు చేసి యూనివర్సిటీ పేరు మీద మార్చుకుంటున్నది. ఈ స్థలం పక్కనే ఉన్నటువంటి సర్వే నెంబర్ 354లో 15.30 ఎకరాలు గల ప్రభుత్వ భూమిలో 5 ఎకరాలు తమ యూనివర్సిటీకి కేటాయించాలని అడగడాన్ని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు కార్తిక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్‌లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో 5 ఎకరాలు తమ యూనివర్సిటీకి కేటాయించాలని కోర్టుకి వెళ్లడం, ఆ ప్రభుత్వ భూమిని ఎమ్మార్వో, రెవెన్యూ ఉన్నతాధికారులు భూమి మార్పిడికి సిద్ధమైనటువంటి సమాచారం వచ్చిందన్నారు. ఈ ప్రభుత్వ భూమి దుండిగల్ గండి మైసమ్మ నుండి మియాపూర్ వెళ్లే ప్రధాన రహదారిలో ఉందని, కోట్ల విలువ చేసే ఈ భూమిని రెవెన్యూ అధికారులు అత్యుత్సాహంతో ప్రైవేట్ కేఎల్ యూనివర్సిటీకి భూమి మార్పిడి ప్రక్రియ చేయాలని ఉవ్విళ్లూరుతున్నట్లు అనిపిస్తుందన్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని భూమి మార్పిడి ప్రక్రియను ఆపేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శివ, సాయి, నిఖిల్, సిద్ధార్థ్, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా సాగిన స్వామివారి శృంగార డోలోత్సవం



ఘటాభిషేక కార్యక్రమం 81 కలశాలతో నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి,, మే 30 ప్రభాతవార్త:

చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి శృంగార డోలోత్సవం గురువారం నేత్రపర్వంగా నిర్వహించారు. పాంఛరాత్రాగ శాస్త్రోక్తంగా ఉత్సవాలను ఆలయం వ్యవస్థాపక వంశీయులు స్వర్గీయ గుడిదేవుని రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు, ఆలయం వంశీయుకులు గుడిదేవుని శ్రీనాథ్‌గౌడ్-కీర్తి దంపతులు, ఈవో కె.రామాంజనేయుల సమక్షంలో విష్వక్సేన పూజ, రక్షాబంధనము, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట, మహానివేదన, మంత్రపుష్పం వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఘటాభిషేక కార్యక్రమం 81 కలశాలతో జరిగింది. అభిషేకం చేయించుకున్న వారికి స్వామివారి వెండిపూత ఘటాభిషేక అష్టలక్ష్మి కలశాలను ఇచ్చారు. మహానివేదన, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం పూర్తి అయిన అనంతరం స్వామివారి శృంగార డోలోత్సవం జరిగింది. బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న వేదపండితులకు, అర్చకస్వాములకు సన్మాన కార్యక్రమం జరిగింది. బ్రహ్మోత్సవాలు ఈ కార్యక్రమంతో సమాప్తమయ్యాయి.

## అద్భుతంగా సాగిన 'జానపద గీత విహారం'



గానం చేస్తున్న శోభారాణి బృందం

**చిక్కడపల్లి, మే 30 ప్రభాతవార్త:** శోభా ఇంటర్నేషనల్ అకాడమి అధినేత్రి, ప్రముఖ గాయనీ శోభారాణి ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరాముని జయంతి, జానపద బ్రహ్మ విఠలాచార్య వర్దంతి సందర్భంగా 'జానపద గీత విహారం' కార్యక్రమాన్ని గురువారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని 'కళాభారతి' సిటీ కల్చరల్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ విజ్ఞానవిశారద ఎస్వీ.రామారావు హాజరై అద్భుతంగా గానం చేసిన గాయనీ గాయకులను సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన జానపద గీత విహారంలో ప్రధాన గాయనీ శోభారాణితో పాటు ఆస్థాన గాయకుడు అంబాలం శ్రీకాంత్, నాగేశ్వరరావు, మల్లాది శ్రీనివాస్, పి.అనంతలక్ష్మి, దుర్గసౌజన్య, దర్శనం శ్యామల తదితరులు అద్భుతంగా గానం చేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి తారకరామారావు, విఠలాచార్య నటించిన చిత్రాలైన 'కదలడు-వదలడు', 'విజయం మనదే', 'మంగమ్మ శపథం', 'రాజకోట రహస్యం', 'అగ్గిబరాటా', 'లక్ష్మీకటాక్షం', 'అగ్గి పిడుగు', 'గండికోట రహస్యం', 'పిడుగు రాముడు' వంటి చిత్రాల నుంచి పాటలను గాయనీ గాయకులు పాడారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

నిట్ నం & తేది: 03/DB/EE/ అల్వాల్ సర్కిల్/GHMC/2024-25. తేది: 29.05.2024
పనిపేరు: వర్షాకాల అత్యవసర టీమ్‌కు లేబర్‌తో సహా ట్రాక్టర్ యొక్క ఏర్పాటు. అంచనా మొత్తం: రూ. లక్షలలో: 93.60. ప్రారంభ తేదీ, సమయం: 30.05.2024 మ॥ 12.30గం॥, బిడ్ స్వీకరణకు ముగింపు తేదీ, సమయం: 31.05.2024 మ॥ 01.00 గం॥. EE పేరు, చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అల్వాల్ సర్కిల్-27, GHMC. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అల్వాల్ సర్కిల్-27, GHMC.
DIPR.No.99-PP/CL/Advt/1/2024-25 తేదీ:30.05.2024

IN THE COURT OF THE HON'BLE VI Addl. JUNIOR CIVIL JUDGE Cum VI Addl.METROPOLITAN MAGISTRATE, RANGAREDDY AT: L.B.NAGAR.
O.S.NO. 336 OF 2024

Between:
1.Smt Tubati Purna Radhika, W/o. Late Ivaturi Ganesh,Aged about 42 years, Occ: House Wife.
2.Ivaturi Venkata Datta Abhiram, S/o. Late Ivaturi Ganesh, Aged about years, Occ:Minor.
3.Kumari Ivaturi Venkata Aadhya Sri Gayatri, D/o. Late Ivaturi Ganesh Aged about years, Occ: Minor.
4.Sri Ivaturi Venkata Mallikarjuna Rao, S/o Late Ivaturi Sundara Rao, Aged about years, Occ: Retired Employee,
5. Smt Ivaturi Kusuma, W/o Ivaturi Venkata Mallikarjuna Rao, Aged about years, Occ: House Wife,
All are Resident of H.No. 3-1-229/2, Plot No.10, Swobhagya Nagar, Near Aware Global Hospital, L.B.Nagar, K.V.Rangareddy District,Telangana-500 074. ... Plaintiffs
And
1. The Tahisildhar, Saroor Nagar Mandal, K.V.Rangareddy District.
2. ALL CONCERNED
........ Defendants

Please take notice that the Plaintiff filed Suit for Declaration of legal heirs against the Defendants, above plaintiffs are legal heirs of Late Ivaturi Ganesh, If any person/s having any sort of objections, right they may appear before the Hon"ble Court on 11-06-2024 at 10:30am in person or through an advocate. If you fail to appear before the Hon'ble Court on the above said date and time the matter will be decided according to law.

"BY ORDER OF THE COURT"
GADDAM. HANUMAN
Advocates
COUNSEL FOR Decree Holder
Flat No.303, IVth Floor, Prem Sagar Apartment,Street No.3, Tarnaka, Secunderabad-500 017.
Cell.No. 9849030804

PUBLIC NOTICE

It is to inform you to the General Public at large that My Client **Sri Gada Raghavendra** S/o. Late Subhash R/o. H.No.1-6-79/C, Indira nagar, Chaitanyapuri, Saroornagar Mandal, Rangareddy District is intending to purchase the House No.1-6-630 (Old No.1-6-79/A), Plot No.28, admeasuring 100 Sq.Yds or 83.6 Sq.Mts situated at Indiranagar, Kothapet Village, Uppal Mandal, Medchal-Malkajgiri District, North : H.No.1-6-79/B on Plot No.29, South: House No. 1-6-79 on Plot No.27, East: 30' Wide Road, West: Common Passage & Neighbour's House from it's Lawful Owner and possessor of the above said property i.e., Sri Togari Govind Rao S/o. Late Rama Swamy. Accordingly my client has entered into an Agreement of Sale, dated 18-05-2024 with the said Sri Togari Govind Rao for the purchase of the Schedule of Property for a valid consideration. The said Sri Togari Govind Rao was purchased the Schedule of Property through a Registered Sale Deed No.8518/2003, dated 17-07-2003 with the SRO, Uppal and the said document was also Rectified by executing a Registered Rectification Deed No. 9028/2003, dated 31-07-2003 with office of SRO, Uppal. From then the said Sri Togari Govind Rao is in possession and enjoyment of the same till today. If anybody is claiming the above said Schedule of Property approach my client or at my office with all the concerned documents within 7 days from the date of this publication.

**Sd/- Chandra Sekhar Sunku**
**Advocate**
H.No.83-191/136 (188/C), Vengal Rao Nagar Colony, Hydeabad-500 038.
**Ph No.9247408839**

IN THE COURT OF THE HON'BLE IX ADDL. CHIEF JUDGE,CITY CIVIL COURTAT: HYDERABAD
O.S. NO. 156 OF 2024

Between:
**Sri. U. Krishna Ved**
S/o. Late Uppuluri Satyanarayana Viji
Aged about: 54 yrs, Occ: Private Service, R/o. Pearl 1103, My Home Jewel, Madinaguda, R.R.District. ....Plaintiff
AND
1. The Tahsildar
Asifnagar Mandal, Mallepalli, Hyderabad.
2. The Deputy Commissioner,
Circle-GHMC, Hyderabad.
3. All Concerned ...Defendants
To
All Concerned .... (Defendant No.3)

NOTICE

That the abovenamed plaintiff filed the above suit for Declaration of Legal Heir against all concerned and others in respect of the below mentioned scheduled of property. The said case is posted on 07-06-2024 for your appearance. Any person/persons having any claim or interest either in person or through duly instructed agent on the said date at 10.30 A.Mbefore the Hon'ble Court, as otherwise, the Hon'ble Court will proceed with the matter in your absence.

SUIT SCHEDULE PROPERTY

All that the House No. 95/3rt, bearing Municipal House No.10-3-595, admeasuring 267.75, sq.yards or equivalent to 223.83 sq.mtrs., bearing Municipal House No.consisting of Ground, First and Second Floors consisting of 4,500 sq.feet situated at Mallepally, Vijaynagar colony, Hyderabad. North: House No. 96/3RT, South: House No.94/3RT, East: Road, West: House No.100/3RT

//By order of the Court//
**P. RADHIKA SHARMA**
**Advocate**
#7, Near Uppal Metro Station, Uppal, Medchal-Malkajgiri District, TS-500 098
**Cell: 8019600006, 8247499300**

PUBLIC NOTICE

The General Public hereby informed that my Clients **(1) Mr. HIRARAM RAJPUROHIT** S/o Joharji Rajpurohit, age 57 years, and **(2) Smt. SITA DEVI** W/o Hiraram Rajpurohit, age 42 years, both are R/o H.No.15-4-407, Osmanshahi, Begum Bazar, Hyderabad, T.S., have entered into an Agreement of Sale and agreed to purchase the House bearing MCH Nos.4-8-513 to 515 & 560, 561 (PTI No. 1080411293), Old Nos.3148 to 3149, 3196 and 3197), admeasuring 114 Sq.yards or equivalent to 95.31 Sq.meters, situated at Gowliguda, Hyderabad, T.S., from its Owners **(1) Smt. MADHU TULARIHA** W/o Dr. Surya Prakash Tulariha, age 65 years, R/o H.No. 14-4-314 to 319, Begum Bazar, Hyderabad, **(2) Smt. SANTOSH JAISWAL** W/o A.Devilal, age 67 years, R/o House No.19-1-11, Doodbowli, Umdabazar, Hyderabad, T.S., and also paid substantial amount to them as an advance sale consideration.
If anybody is having any kind of right, title or interest in respect to the above said property then he/she/they may submit the objections in writing to the undersigned within 5 (Five) Days from the date of publication of this notice failing which my clients will proceed with the sale transaction and no objection/s whatsoever will be entertained thereafter.

**Sd/- SUJIT JAISWAL**
**Advocate,**
C/o THAKUR ASSOCIATES, F.No.G1, 3-4-340/1, SARASWATI RESIDENCY, BARKATPURA, KACHIGUDA, HYDERABAD,T.S.
**Mobile No.7649999999**
DATE: 31-05-2024.

## పేదలు సిఎంఆర్‌ఎఫ్ సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



లబ్ధిదారుడికి ఎల్‌ఓసిని అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, మే 30 ప్రభాతవార్త :** సిఎంఆర్‌ఎఫ్ పథకాన్ని అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ సర్కిల్ రామంతాపూర్ డివిజన్ బాలాజీ నగర్‌కు చెందిన మల్లేష్‌యాదవ్‌కు మెరుగైన వైద్యం కోసం సిఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.లక్ష 50వేల చెక్‌ను అందజేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేదలు, మధ్య తరగతి ప్రజలు తమ చికిత్సల కోసం అయ్యే ఖర్చు కోసం సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన పేదలకు ఈ పథకం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. దీనిని అర్హులైన పేదలు ఉపయోగించుకుని లబ్ధి పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ సీనియర్ నేతలు గంధం నాగేశ్వర్‌రావు, బోసాని పవన్, చాంద్‌పాషా, దోసల శంకర్, గడ్డం పాపిరెడ్డి, ఆనంద్, టోని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు



ఊరేగింపులో పాల్గొన్న తీగల సునరిత అజిత్‌రెడ్డి, తీగల స్వాతి రంజిత్‌రెడ్డి

**సరూర్‌నగర్, మే 30 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్ కాలనీలోనున్న శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం పదకొండవ వార్షికోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఉత్సవాల్లో భాగంగా శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి కళ్యాణం అదే విధంగా శ్రీ సిద్ధి, బుద్ధి, గణపతి కళ్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా శివసాయినగర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి, సిద్ధి, బుద్ధి, గణపతి మూర్తులను భక్తి శ్రద్ధలతో ముగించారు. అంతకు ముందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పండిత సతాౕరం నిర్వహించారు. ఉత్సవ మూర్తుల ఊరేగింపు కార్యక్రమంలో తీగల స్వాతి రంజిత్‌రెడ్డి, మూసారంబాగ్ మాజీ కార్పొరేటర్ తీగల సునరితా అజిత్‌రెడ్డి, మీర్‌పేట్ 28వ డివిజన్ బిఆర్‌ఎస్ ఇంఛార్జి బలరాం, ఆలయ కమిటీ సభ్యులు సంతోష్‌రెడ్డి, వెంకట కృష్ణారావు, అన్నాజీరావు, వెంకట రమణ, ఆలయ ప్రధాన అర్చకుడు లక్ష్మీ గణపతిరావు, కాలనీ అధ్యక్షుడు పప్పు శ్యామ్ కుమార్‌లతో పాటు శ్రీహర్ష, లక్ష్మీనర్సింహమూర్తి, బాపిరాజు, గంగా రామకృష్ణ, సత్య సంతోష్, ఉదయ్‌రాజ్, మహిళా సభ్యులు లక్ష్మీ, మీనాక్షి, విజయ, సుశీల, నాగశ్రీ, జ్యోతి, లీలావతి, సుజాత, స్వరూప, శుకృతి, శర్వాణి, సౌమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట మారుతీనగర్‌లో భక్తి శ్రద్ధలతో హనుమజ్జయంతి ఉత్సవాలు



మామిడిపండ్ల అలంకరణలో స్వామి, పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**హైదరాబాద్, మే 30 ప్రభాతవార్త :** శ్రీ హనుమజ్జయంతి ఉత్సవాలు భక్తుల కోలాహలం మధ్య ఘనంగా జరుగుతున్నాయి. కొత్తపేట మారుతీనగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి శ్రీ రాజరాజేశ్వరి శ్రీహరి సుత అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో శ్రీ హనుమజ్జయంతి ఉత్సవాలు ఈ నెల 28వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా 3వ రోజు గురువారం విశేష ఆజ్య భిషేకము (నెయ్యితో), సహస్ర కదలిఫలార్చన, నీరాజనం, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు దేవాలయం ప్రధాన అర్చకుడు గుండెపూడి సుధీర్ శర్మ నేతృత్వంలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణ మధ్య పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గత మూడు రోజులుగా జరుగుతున్న హనుమాన్‌జయంతి మహోత్సవం కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ ప్రతినిధులు మురళీధర్ రావు, కామేశ్వరరావు, మల్లేశం పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, మే 30 ప్రభాతవార్త :** ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఉప్పల్ భగాయత్ ఎఇ బి.కిరణ్‌కుమార్ తెలిపారు. ఉప్పల్ 11 కెవి సత్యనగర్ పీడర్ ప.రిధిలోని సత్యనగర్, శాంతినగర్, ట్రైకలర్ అపార్ట్‌మెంట్, అధిత్య ఆసుపత్రి, నల్ల పోచమ్మ ఆలయం తదితర ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. అదే విధంగా 11కెవి జెర్సీ పీడర్ పరిధిలోని జెర్సీ డైరీ, లక్ష్మీనారాయణకాలనీ, అభయాంజనేయస్వామి ఆలయం, గుబ్బ లైన్, ఇఎస్ఐ ఆసుపత్రి, ఐడిఏ ఉప్పల్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

**రామంతాపూర్‌లో...** రామంతాపూర్ 11 కెవి శ్రీనగర్ కాలనీ పీడర్ పరిధిలోని భరత్‌నగర్, గాంధీనగర్, పాతరామంతాపూర్, శ్రీనగర్‌కాలనీ, శాంతినగర్, రాజేంద్రనగర్, ఆనంద్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి 12.30 గంటల వరకు, అదే విధంగా 11 కెవి దూరదర్శన్ పీడర్ పరిధిలోని ఎన్ఎస్‌టిఐ, ఎస్ఐఇటి, హోమియోపతి కళాశాల, దూరదర్శన్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఎఇ రాములు తెలిపారు.

**నాచారంలో...** నాచారంలోని 11 కెవి రాంరెడ్డినగర్ పీడర్ పరిధిలోని దుర్గానగర్,బాబానగర్, నాచారంవిలేజ్, ఎర్రకుంట, అంబేడ్కర్‌నగర్, కమలబాయి నగర్,హనుమాన్‌నగర్, రాంరెడ్డినగర్‌కమాన్, జనప్రియఅపార్ట్‌మెంట్, సాయిరాంనగర్. 11 కెవి వైజయంతి పీడర్ పరిధిలోని కౌండిన్యనగర్, వైజయంతి దియేటర్, రవీంద్రనగర్, సాయినగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10.30 గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఎఇ నాగరాజు తెలిపారు. 11కెవి శాంతిగార్డెన్ పీడర్ పరిధిలోని శాంతిగార్డెన్ అపార్ట్‌మెంట్, ఇందిరానగర్, రాఘవేంద్రనగర్, కాంక్రీట్ ప్లాజాతోపాటు, 11 కెవి సాయి బాబా దేవాలయం పీడర్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ, రాఘవేంద్రకాలనీ, సాయినగర్, రవీంద్రనగర్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ బి.నాగరాజు తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని కోరారు.

## ఇంటి నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై వేస్తే కఠిన చర్యలు : డిసి అంజనేయులు




నిర్మాణ వ్యర్థాలు వేయవద్దని బోర్డులు ఏర్పాటు చేసిన జిహెచ్ఎంసి అధికారులు

**ఉప్పల్, మే 30 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఇంటి నిర్మాణ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ డిప్యూటి కమిషనర్ అంజనేయులు తెలిపారు. ఇంటి నిర్మాణ వ్యర్థాలు పడవేసే వాహనదారులకు అవగాహన కల్పించేందుకు బోర్డులు ఏర్పాటు చేశామని, అన్ని ప్రాంతాల్లో సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉప్పల్ దేవేందర్‌నగర్ నుంచి రామంతాపూర్ అలీ కేఫ్ వరకు నాలా రోడ్డుపక్కన ఇంటి నిర్మాణ వ్యర్థాలు వేస్తున్నారని, దీనిపై 24 గంటలు నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వాహనదారులు నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై వ్యర్థాలు వేస్తే రూ.25వేల జరిమానా విధిస్తామని, రెండోసారి వేస్తే రూ.50వేల జరిమానా విధిస్తామని తెలిపారు. మూడోసారి పట్టుబడితే రూ.లక్ష జరిమానాతోపాటు, క్రిమినల్ కేసు నమోదు చేస్తామని తెలిపారు. రాంకీ సంస్థ, జిహెచ్ఎంసి సంయుక్తంగా దీనిపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ఒక్కో మెట్రిక్ టన్నుకు రూ.175 చొప్పున, ఒక మినీ టిప్పర్‌కు రూ.350 రుసుం చెల్లించి అధికారికంగా డెమోలిషన్ అండ్ కన్‌స్ట్రక్షన్ వేస్ట్ వేయవచ్చని తెలిపారు. మీ ఇంటి వ్యర్థాలు ఉంటే ఒక టన్నుకు రూ.407 చెల్లించాల్సి ఉంటుందని, ఇందు కోసం ప్రత్యేకంగా ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు 9100927073 వాట్సాప్ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.

## నేటి నుంచి చిలుకానగర్ అభయాంజనేయస్వామి వార్షికోత్సవాలు

**ఉప్పల్, మే 30 ప్రభాతవార్త :** చిలుకానగర్ గుట్టపై కొలువుదీరిన శ్రీ అభయాంజనేయస్వామి ద్వితీయ వార్షికోత్సవాలు ఈనెల 31 నుంచి నిర్వహి స్తున్నట్లు ఆలయధర్మకర్త, శాశ్వత కమిటి సభ్యులు గుడి స్వర్ణ మధుసూధన్‌రెడ్డి తెలిపారు. ఈనెల 31న నుంచి వచ్చేనెల 1వరకు జరిగే ఈ ఉత్సవాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 31న శ్రీ లక్ష్మీగణపతి ఆరాధన పూజాక్రతువు, జూన్ 1న శ్రీ లక్ష్మీ గణపతి, గోలక్ష్మి ఆరాధన, గణపతి పూజ, పుణ్యావాహచనం, అఖండ దీపస్తాపన, అంకురార్ణణం, పంచామృత ఏకాదశ మన్యుసూక్త, అభిషేకం, సహస్ర తమలపాకులతో సహస్రనామార్చన, మన్యుసూక్త హనం, హనుమాన్ జయంతోత్సవం, ఆభయ అంజనేయస్వామి దివ్య దర్శనం, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు జి.వెంకటరమణశర్మ పంతులు ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.ఈ నెల 1వ తేదిన అన్నదానం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.



చిలుకానగర్‌లో కొలువుదీరిన శ్రీ అభయాంజనేయస్వామి దృశ్యం.

## ప్రభుత్వ పాఠశాలలో సదుపాయాలు కల్పించాలి : ఎఐవైఎఫ్ నాయకులు



సదుపాయాలు కల్పించాలని నిరసన వ్యక్తం చేస్తున్న ఎఐవైఎఫ్ నేతలు

**ఉప్పల్, మే 30 ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ అఖిల భారత యువజన సమాఖ్య ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో సర్వే నిర్వహించారు. ఉప్పల్‌లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో సర్వే నిర్వహించి విద్యార్థుల కల్పిస్తున్న సదుపాయాలు పరిశీలించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలిఉల్లాఖాద్రి, కల్లూరి ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదోడ్లు సరిగ్గా లేవని, తరగతి గదులు కిటికీలకు డోర్లు లేవని తెలిపారు. పాఠశాల పరిసరాల్లో మద్యం సీసాలుతో చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా ఉందని తెలిపారు. దీనిపై ప్రభుత్వం స్పందించి పాఠశాలలో సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నేతలు ఎన్.శ్రీకాంత్, శేఖర్, గిరిబాబు, బాల సంఘం నేతలు కీర్తన్, మధురిమ, రమ్య, సౌజన్య, దీప్తి, మోహన్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## హోటల్‌లో వంట సామాగ్రి చోరీ

**హయత్‌నగర్, మే 30 ప్రభాతవార్త:** విజయవాడ జాతీయ రహదారి పక్కనున్న హోటల్‌లో బుధవారం రాత్రి దొంగలు వంటసామాగ్రి అపహరించారు. వివరాలు... హయత్‌నగర్ డివిజన్ సీతారాంపురం కాలనీ సమీపంలో ఇటీవల ప్రారంభించిన విహారీ హోటల్ యజమానులు రవి, రాజులు రోజులాగే బుధవారంరాత్రి హోటల్‌ను మూసి ఇంటికి వెళ్లిపోయారు. వాచ్‌మెన్ హోటల్ ముందు నిద్రపోయాడు. అర్థరాత్రి సమయంలో దుండగులు హోటల్ వెనుక వైపున కిచెన్ తలుపును బలవంతంగా తెరిచి వంటసామాగ్రి, 4 సిలిండర్లు, ఫ్రిజ్‌ను ఎత్తుకుని వాహనంలో పరారయ్యారు. హోటల్ యజమానుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన : లచ్చిరెడ్డి



పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి, అధికారులు భవ్యారెడ్డి

**వనస్థలిపురం, మే 30 ప్రభాతవార్త :** బి.యన్.రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్ వీకర్ సెక్షన్ కాలనీనుంచి బతుకమ్మకుంట డ్రైనేజ్ పైప్‌లైన్ వరకు జరగబోయే నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను బి.యన్.రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి జలమండలి మేనేజర్ భవ్యారెడ్డితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బస్తీ సభ్యులు సత్యనారాయణ, జగన్, ముఖేష్, వాటర్‌వర్క్స్ సూపర్‌వైజర్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



ట్రంక్ లైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, మే 30 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న ట్రంక్ లైన్ పనులను బుధవారం స్థానిక శాసనసభ్యురాలు, మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. మీర్‌పేట్ మంత్రాల చెరువు వద్ద ఆమె ట్రంక్ లైన్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్నందున్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ట్రంక్‌లైన్ పనులను అడ్డుకుంటే ఉపేక్షించేది లేదు : కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి



పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

**హయత్‌నగర్, మే 30 ప్రభాతవార్త:** ప్రజాఅవసరాల నిమిత్తం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటే ఉపేక్షించేది లేదని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలో సీఎస్ఆర్ కాలనీ నుంచి మొదలైన ట్రంక్‌లైన్ పనులను ఆయన గురువారం కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి పర్యవేక్షించారు. డివిజన్ పరిధిలో దాదాపు 10 కాలనీలకు పైగా ఉపయోగపడే ట్రంక్‌లైన్ పనులకు కొందరు కాలనీవాసులు, మరికొందరు నకిలీ జర్నలిస్టులు అడ్డుకుని ఆటంకాలు సృష్టిస్తున్నారని తెలిపారు. బ్లాస్టింగ్ కారణంగా తమ ఇళ్లకు ఇబ్బందులు కలుగుతుందని కాలనీవాసులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పై కాలనీల ప్రజలు సహకరిస్తేనే పనులు ఇంతవరకు వచ్చాయని వివరించారు. ట్రంక్‌లైన్ పనులకు అన్ని అనుమతులు ఉన్నాయని కొంతమంది నకిలీ జర్నలిస్టులు కాంట్రాక్టర్‌ను బెదిరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. నెల రోజులుగా పనులు నిలిచిపోయాయని, అడ్డంకులు సృషించే వారిపై చట్ట రీత్యా చర్యలకోసం ఫిర్యాదు చేస్తానన్నారు. కాలనీవాసులు ఇబ్బందులుంటే తనతో పాటు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

## నిరుపేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లకు పంపిణీ : చైల్డ్ సపోర్ట్ పౌండేషన్



బీరప్పగడ్డ కమ్యూనిటిహాల్‌లో విద్యార్థులకు బ్యాగ్‌లు, పుస్తకాలు పంపిణీ చేస్తున్న గణేష్‌రెడ్డి, శివకుమార్ తదితరులు

**ఉప్పల్, మే 30 ప్రభాతవార్త :** చైల్డ్ సపోర్ట్ పౌండేషన్ నిర్వహకులు గణేష్‌రెడ్డి, సంజీవ్ ఆధ్వర్యంలో బీరప్పగడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు బ్యాగ్‌లు, నోటు పుస్తకాలు, ఇతర వస్తువులు అందజేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో : చైల్డ్ సపోర్ట్ పౌండేషన్ నిర్వహకులు గణేష్‌రెడ్డి, సంజీవ్, కాలనీ అధ్యక్షుడు ఆర్.శివకుమార్, లక్ష్మీనారాయణ, కడారి నరసింహ, పిట్ట శ్రీనివాస్, సామల నరేందర్, ఎం.నవీన్, కనకం ప్రకాష్,తమల శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైల్డ్ సపోర్ట్ పౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. బీరప్పగడ్డ కమ్యూనిటిహాల్‌లో ఉన్న సుమారు 150 మంది పేద విద్యార్థులకు చేయూత అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత విద్య వైద్యం కావాలి : శ్రీవాణిఅంజన్

**హైదరాబాద్, మే 30 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలో అవసరం లేదని పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఉచిత విద్యావైద్యం రైతులకు చేయూతను అందించే పథకాలు ప్రవేశ పెట్టాలని సరూర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ కుమార్ పేర్కొన్నారు. 6 గ్యారంటీలతో ఒరిగేదేమీ లేదని ఉచిత విద్య వైద్యం రైతులకు చేయూత ఇవ్వాలని కోరుతూ గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కార్పొరేటర్ లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలో పేదలకు విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. లక్షల్లో ఫీజులు కట్టలేక నిరుపేదలు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో ఉచిత విద్యను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆరుగాలం శ్రమించి ప్రజలకు అన్నం పెట్టే రైతులకు చేయూతను అందించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.



లేఖను చూపిస్తున్న శ్రీవాణిఅంజన్



ఆటోనగర్‌లో వ్యవసాయ విత్తనాల గోదాములలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వ్యవసాయ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహిస్తున్న వనస్థలిపురం ఏసీపీ కాసిరెడ్డి ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి తదితరులు (ప్రభాతవార్త, వనస్థలిపురం)

## ఎన్నికల కోడ్‌తో అభివృద్ధి పనులకు అంతరాయం : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్, మే 30 ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ వల్ల పనులకు అంతరాయం జరిగిందని కోడ్ అనంతరం పనులను చేస్తామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ న్యూగడ్డిఅన్నారం కాలనీవాసులతో స్థానిక సమస్యలపై సమావేశం నిర్వహించారు. చిన్నపాటి వర్షానికి కాలనీ మొత్తం డ్రైనేజీనీటితో అతలాకుతలం అవుతుందని, ఐ.ఎస్. సదన్‌నుంచి వచ్చే నూతన డ్రైన్ నిర్మాణం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని త్వరగా డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు ఎమ్మెల్యేను కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ఎన్నికల కోడ్ కు ముందే నూతన డ్రైన్స్ నిర్మాణ పనుల కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కోడ్ తో టెండర్ ప్రక్రియ కొంత ఆలస్యంగా జరిగిందని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగియగానే నూతన బాక్స్ డ్రైన్స్ పనులు సకాలంలో పూర్తి అయితే కాలనీ వాసులకు ముంపు సమస్య నుండి విముక్తి లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,కాలనీ వాసులు రఘు, ప్రసాద్, రామ్మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పండుగలా నిర్వహించాలి



సమావేశంలో దిశానిర్దేశనం చేస్తున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, మే 30 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆమె మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ దీన్‌దయాళ్‌నగర్ ఆర్‌సిఐ రోడ్డులోనున్న తన క్యాంపు కార్యాలయంలో ఆమె బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లు, జల్‌పల్లి మున్సిపాలిటీలకు చెందిన బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 1, 2, 3 తేదీల్లో మూడు రోజుల పాటు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలను పార్టీ తరపున నిర్వహించాలని సిఎం కెసిఆర్ ఆదేశించారని తెలిపారు. ఈ నేపథ్యంలో జూన్ 1న అమరవీరులకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించాలని, 2న ఆసుపత్రులు, అనాధాశ్రమాల్లో పండ్లు, మిఠాయిలు పంపిణీ చేయాలని, 4న పార్టీ కార్యాలయాల వద్ద బిఆర్‌ఎస్ జెండాలను ఎగురవేయాలని ఆమె వివరించారు. ఈ మేరకు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలను పండుగలా నిర్వహించి విజయవంతం చేయాలని సబితారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ సరూర్‌నగర్ మండల ప్రజాపరిషత్ ప్రథమ ఎంపిపి జిల్లెల కృష్ణారెడ్డితో పాటు కార్పొరేషన్లకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఓజోన్ ఆసుపత్రిలో కార్డియో థొరాసిక్ ఆపరేషన్స్ థియేటర్ ప్రారంభం

**హైదరాబాద్, మే 30 ప్రభాతవార్త :** ఆర్‌కెపురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలోని ఓజోన్ ఆస్పత్రిలో కార్డియో తొరాసిక్ ఆపరేషన్స్ థియేటర్ ను ఓజోన్ ఆసుపత్రి చైర్మన్ సత్యసాయిప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ మిస్ దీప్తిలు ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గుండె శస్త్ర చికిత్సలు చేసే సేవలు అందించే ఆస్పత్రులు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఈ శస్త్ర చికిత్స కేవలం ఓజోన్ ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. అందరికీ నాణ్యమైన వైద్యాన్ని అతి తక్కువకే అందించడమే ఓజోన్ ఆస్పత్రి లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఇంద్రసేనారెడ్డి, పూజిత, సిహెచ్. శ్రీనివాసరావు, మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఐటియు అవిర్బావ వేడుకలు



ఉప్పల్‌లో సిఐటియు జెండా అవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు కార్యదర్శి జె.వెంకన్న తదితరులు

**ఉప్పల్, మే 30 ప్రభాతవార్త :** సిఐటియు 54వ అవిర్బావ దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు ఉప్పల్ కార్యదర్శి జె.వెంకన్న జెండా అవిష్కరించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఐక్యతపోరాటం అనే నినాదంతో కార్మిక సంఘాలను కార్మికులను కలుపుకుని కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా పోరాటం చేస్తున్నామని తెలిపారు. కార్మికుల పక్షాన పోరాటం చేసిన ఘనత సిఐటియుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు వెంకటేష్, శివ, శేఖర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దఅంబర్‌పేట సబ్‌స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు...

**హయత్‌నగర్, మే 30 ప్రభాతవార్త:** శాఖాపరమైన మరమ్మతులు, చెట్ల నరికివేత కారణంగా పెద్దఅంబర్‌పేట సబ్‌స్టేషన్ 11కెవి టౌన్ ఫీడర్ పరిధి శుక్రవారం ఉదయం 10.30గంటలనుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దఅంబర్‌పేట పట్టణం, శివగంగాకాలనీ, భువనేశ్వరినగర్, స్వగృహ వెంచర్, అంబికానగర్, పోలీస్‌కాలనీ, హనుమాన్‌నగర్, వినాయక్ నగర్, మైత్రిసిరిపురం ప్రాంతాలలో సరఫరా నిలిచిపోతుందన్నారు. పెద్ద అంబర్‌పేట నుంచి వెలుబడే 11కెవి కోహెడ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు సాయికాలనీ, లక్ష్మీకుటీర్, శిల్పికాలనీ, బ్యాంక్‌కాలనీ, యాదాద్రినగర్, శాంతినగర్, బలిజగూడ రోడ్డు పరిసర ప్రాంతాలు, సదాశివ, తారాగృహాలు, హరితహారం కాలనీ, రిజిస్ట్రేషన్ కార్యాలయం, కోహెడ రోడ్డు పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.